

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 9

## నేడు పలమనేరులో
# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరం నందు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధి లోని ప్రజల కొరకు ప్రత్యేకంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారన్నారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా కేంద్రంలో జరుగు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

# స్పెషలిస్ట్ డాక్టర్ల దందా

**మా ఆసుపత్రిలో మాత్రమే మందులు కొనుగోలు చేయాలి**

- కొనకుంటే రోగులపై దూషణలు... లేదంటే వైద్యం చేయం
- ఎక్కడా లభించని పీసీడి కంపెనీల ఉత్పత్తులను అంటగడుతున్న వైద్యులు
- కొందరు వైద్యులకు సొంత పీసీడీ ఔషధ కంపెనీలు
- పీసీడీ కంపెనీల మందుల పనితీరుపై తనిఖీలు శూన్యం
- కనిపించని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ అధికారులు
- మామూళ్ల ముసుగులో డ్రగ్స్ అధికారులు
- సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుచేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్న డ్రగ్స్ విభాగ అధికారులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో వస్తున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం కారణంగా శరీరంలోని కొన్ని అవయవాలకు వైద్యం చికిత్సలు చేసేందుకు కొంతమంది వైద్యులు కొన్ని వ్యాధులకు చికిత్స చేసేందుకు "స్పెషలిస్టులుగా" పేరు పొందారు. ఈ స్పెషలిస్టులు తమ తమ ఫార్మసీలలో మందుల అమ్మకాలలో ఒక ప్రత్యేకమైన పద్ధతి

మిగతా 8లో

## ఆక్రమణకు
# గురవుతున్న చెరువులు

**చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖ.. నీటి వనరులపై**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెరువులు, కుంటలు వంకలు పంట కాలువలు కబ్జాకు గురవుతున్నాయి చెరువులను సంరక్షించి భావితరాలకు నీటి వనరులు అందించాల్సిన బాధ్యత కలిగిన ఇరిగేషన్ రెవెన్యూ శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువులు కబ్జాకు గురైతే సామాజిక సమస్య ఏర్పడుతుంది ప్రధానంగా పర్యావరణం నీటి వనరులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. చెరువులు ఆక్రమించడం ద్వారా అవి కనుమరుగైపోవడంతో పాటు నీటి మట్టాలు తగ్గిపోయి భావితరాలకు చుక్కనీరు లేకుండా పోయే అవకాశం ఉంటుంది పర్యావరణం భూగర్భ జలాల పరిరక్షణతో పాటు ప్రజల దాహార్తిని తీర్చేలా దూర దృష్టితో మన పూర్వీకులు ఏర్పాటుచేసిన మంచినీటి చెరువులు కబ్జా దారుల కబంధ హస్తాలలో బందీగా మారుతున్నాయి. ఫలితంగా చెరువులు కనుమరుగై దుర్భిక్ష పరిస్థితులకు కారణమవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడి కోట్ల విలువైన చెరువు భూములు మాయమైపోతున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాలలో వర్షం కురిసిన సందర్భాలలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు కట్టు బట్టలతో రోడ్డున పడే పరిస్తితి



మిగతా 2లో

## మే 1 నుండి పరిశీలనాత్మకంగా వీఐపీ బ్రేకు దర్శనాల్లో మార్పు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేసవి సెలవుల రద్దీ నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే మే 1 నుండి జూలై 15 వరకు బ్రేక్ దర్శనాలు పరిమితం శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం టీటీడీ మే 1 తారీకు నుండి పలు కీలక నిర్ణయాలు అమలు చేయనుంది.వేసవి సెలవుల నేపథ్యంలో ఇప్పటికే తిరుమలకు భక్తుల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో భాగంగా మే 1 తారీకు నుండి జూలై 15వ తారీకు వరకు, వీఐపీ బ్రేక్ దర్శనాలు కేవలం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టీటీడీ పరిమితం చేయనుంది. అదేవిధంగా మే 1 తారీకు నుండి స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రయోగాత్మకంగా ఉదయం 6 గంటల నుండి అమలు చేయనుంది.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. మత్స్యకారుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ తిరిగిందన్నారు. ప్రధానంగా ఎన్నికల్లో ఇచ్చిన మాట నెరవేరుస్తూ.. వేట నిషేధ సమయంలో గతంలో ఇస్తున్న భృతి రూ.10వేలను రూ.20 వేలకు పెంచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "మత్స్యకారుల సేవలో" పేరుతో పథకం ప్రారంభించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. మొత్తం 1.29లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్లను వారి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. మత్స్యకార గ్రామాలు తెదేపాకు అండగా నిలబడ్డాయని.. వేట నిషేధం సమయంలో వారు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతోనే వారికి ఇచ్చే ఆర్థిక సాయం రెట్టింపు చేసినట్లు చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు భృతి ఇవ్వాలని నిర్ణయించిందే 2014లో తెలుగుదేశం పార్టీ నేనని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో.. రూ.300కోట్లకు పైగా ఖర్చు చేసినా మత్స్యకార కుటుంబాలకు ఒరిగిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని.. వలలు, ఐస్ బాక్సులు, పడవలు అదనంగా ఇస్తున్నామని, వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్-గ్రేషియా చెల్లిస్తున్నట్లు చెప్పారు. చేపల ఎగుమతుల్లో రాష్ట్రం ముందంజలో ఉందని, దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉందన్నారు. సంక్షేమ పథకాలను బటన్ నొక్కుడు కార్యక్రమంలా కాకుండా చంద్రబాబునాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకుని వారికి ప్రభుత్వ సాయం అందించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## పరుశురామేశ్వర స్వామి సేవలో తిరుపతి జాయింట్ కలెక్టర్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం ఆనందవల్లి సమేత శ్రీ పరుశు రామేశ్వర స్వామి దేవస్థానానికి తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బాన్సాల్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారిని ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు. కార్య నిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులచేత ఆశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న న్యాచురల్ స్టార్ నాని

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని న్యాచురల్ స్టార్ నాని దర్శించుకున్నారు. హిట్ 3 చిత్ర కథానాయకి శ్రీనిధి శెట్టి తో కలసి ఆదివారం ఉదయం సుప్రభాత సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నానికి వేద పండితులు వేదశీర్వ చనం అందించారు. ఆలయ అధి కారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల వచ్చిన నానిని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. నానితో సెల్ఫీలు దిగి ఖుషీ అయ్యారు. కొందరు భక్తులతో నాని స్వయంగా సెల్ఫీలు తీశారు. దర్శన అనంతరం నాని మీడియాతో మాట్లాడుతూ ప్రతి సినిమా విడుదలకు ముందు శ్రీవారిని దర్శించుకోవడం ఓ ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సినిమా విడుదల ముందు శ్రీవారికి మొక్కులు చెల్లించకుంటే ఓ వెలితి అలానే ఉండిపోతుందని చెప్పారు. చాలా చక్కటి దర్శించడం దర్శనం జరిగిందని చాలా ఆనందంగా ఉందన్నారు.



## మేనకూరు రహదారిపై ట్రాఫిక్

### భారీగా నిలిచిపోయిన వాహనాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వద్దిగుంట్ట కండ్రిగ వద్ద నుంచి మేనకూరు





సెజ్ కువెళ్లే రహదారిపై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వద్దిగుంట కండ్రిగ వద్ద మేనకూరు షెడ్యూల్‌లోని పరిశ్రమ నుంచి వస్తున్న బస్సు గ్రామానికి చెందిన వ్యక్తికి తగిలిందని కొంతమంది యువకులు డ్రైవర్‌పై దాడికి దిగారు. ఈ క్రమంలో బస్సులోని బస్సులోని కార్మికులతో పాటు ఇతర కార్మికులు రోడ్డుపై చేరుకొని బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కార్మికులకు సర్ది చెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

## సూపర్ 30 టోర్నీ విజేతగా వాకాడు

**వాకాడు మేజర్ న్యూస్:** గూడూరు రూరల్ పరిధిలో మట్టిలో మాణిక్యాల అన్వేషణ లక్ష్యంగా జి ఆర్ సి సి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ 30 క్రికెట్ టోర్నీ లో వాకాడు అండర్ 15 జట్టు విజేతగా నిలిచింది. ఆద్యంతం ఉత్కంఠంగా సాగిన ఈ టోర్నీలో అన్ని జట్లు పోటా పోటీగా ప్రతిభను కనబర్చాయి. ఉత్కంఠ పోరులో ఫైనల్ కు చెన్నూరు జట్టు వాకాడు జట్టు చేరాయి. మొదట బ్యాటింగ్ చేసిన వాకాడు జట్టు 105 పరుగులు నిర్ణీత లక్ష్యాన్ని విధించగా ప్రత్యర్థి జట్టు 35 పరుగులు చేసి లక్ష్యాన్ని చేధించడంలో పూర్తిగా విఫలయం అయింది. వాకాడు జట్టులో అరవింద్ ఉత్తమ ఆటగాడిగా ఎంపిక అయ్యాడు, బెస్ట్ బౌలర్ గా అఖిల్ సాయి, బెస్ట్ ఫీల్డర్‌గా గురు తేజ, బెస్ట్ ప్రామిసింగ్ ప్లేయర్ గా వెంకట్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా అరవింద్ ఎంపిక అయ్యారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు ఎ. రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ కె. శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్ రామ్ గోపాల్, జాయింట్ సెక్రెటరీ అవినాష్, చీఫ్ కోచ్ దీపక్ ముల్లా, చీఫ్ సెలెక్టర్ విష్ణువర్ధన్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.




# ఆక్రమణకు గురవుతున్న చెరువులు

(మొదటిపేజీ తరువాయి)

నెలకొంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వర్షపు నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి మండలపరిధిలో 100 ఎకరాలకు పైబడి విస్తీర్ణం కలిగిన చెరువులు 14దాదాపుగా 250 చెరువులు కుంటలు కలవు పట్టణానికి సమీపంగా ఉన్న మేలు పట్ల చెరువు సుబ్బమ్మ చెరువులలో కోట్ల రూపాయల విలువైన చెరువు భూములు ఆక్రమణలకుగురవుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది రెవెన్యూ అధికారుల మెతక వైఖరిని అదునుగా తీసుకున్న కబ్జాదారులు మండలంలో దాదాపుగా అన్ని చెరువులు వంకలు కూడా ఆక్రమించుకుంటున్నారు ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో నీటి వనరుల పరిరక్షణ కోసం, చెరువులను సంరక్షించి భావితరాలకు నీటి వనరులు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, సంబంధిత శాఖ అధికారులు వెంటనే ఆక్రమణలపై విచారణ నిర్వహించి నీటి వనరులు సంరక్షించాలని పలువురు కోరారు అలాగే ఇప్పటికే చెరువులు వాగులు వంకలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను కూల్చి వేసి చెరువులను సంరక్షించి భావితరాలకు నీటి వనరులు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు

### వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి

**కోట, మేజర్‌న్యూస్:** తాము ఎన్నో సంవత్సరాల నుండి అనుబవిస్తున్న భూములను రైతుల వద్ద నుండి లాక్కోవటం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపద్యంలో కోట మాజీ జడ్పిటిసి సభ్యులు, కొత్తపట్నం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ కోరిక మేరకు కోట మండలం కొత్తపట్నం గ్రామపంచాయతీ లోని శ్రీనివాససత్రం గ్రామంలో ఆదివారం ఆ గ్రామానికి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి భూములు కోల్పోతున్న బాధితుల తరపున మాట్లాడుతూ ఈ ప్రాంతం గురించి క్షుణ్ణంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కి తెలుసు అన్నారు. రైతులను అధికారులు బెదిరించడం మానుకోవాలన్నారు. అదేవిధంగా భూముల పరిహారం విషయంలో కూడా పక్షపాతం వ్యవహరించడం తగదన్నారు. క్రిస్‌సిటీ ప్రాజెక్ట్‌కి సంబంధించి కొత్తపట్నం పంచాయతీ రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు.



# కూల్ డ్రింక్ షాప్‌లో చోరీ



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్‌లోని బ్రాందీ షాపుకు ఎదురుగా ఉన్న కూల్ డ్రింక్ షాప్ లో గుర్తు తెలియని దుండగులు షాపు షట్టర్‌ను పగలగొట్టి షాప్‌లో ఉన్న పదివేల రూపాయల నగదు చోరీ చేశారు. బాధితురాలు చింతల రమణమ్మ రోజు వారి విధంగానే శనివారం రాత్రి 9 గంటలకు తమ షాపుకు తాళాలను బిగించి వారి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయాన్నే బాధితురాలు రమణమ్మ వారి షాపు వద్దకు వచ్చి షాపును ఓపెన్ చేయడానికి వెళ్ళగా వారి షాపుకు సంబంధించిన షటర్ను, షటర్లకు బిగించిన తాళం ను పగలగొట్టి, ఉండడం గమనించిన బాధితురాలు చింతల రమణమ్మ లబోదిబోమంటూ షాపులోనికి వెళ్లి చూడగా ఆమె ఎప్పటినుంచో దాచుకొన్న పదివేల రూపాయల నగదు ఉంచిన చోట లేకపోవడంతో బాధితురాలు చింతల రమణమ్మ లబోదిబోమంటూ తమ ఆవేదనతో కుప్పకూలారు. దుండగులు షట్టర్ను పగలగొట్టడానికి, ఉపయోగించిన పరికరాలను ఇక్కడే ఉంచి ఉన్నారు. దయచేసి తమకు జరిగిన అన్యాయానికి సదరు వాకాడు మండల సబ్‌ఇన్స్పెక్టర్ నాగబాబు దుండగులను పట్టుకొని తమకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.







## 40 కుటుంబాలకు స్వయంపాక వితరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని సీతారామభార్గవ సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాకుమాను మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డి, లావణ్య కుటుంబ సభ్యుల సౌజన్యంతో ముఖ్య అతిథులు కాకుమాను సిద్ధాంతి, డాక్టర్ దీవి శ్రీనివాస్ చేతులమీదుగా 40 పేదకుటుంబాలకు ఒక లక్ష 35వేల రూపాయలు విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు అందజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నప్పటికీ స్వదేశంలోని ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి గురించి ఆలోచించడం దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, ప్రముఖ గ్రామీణ వైద్యులు డాక్టర్ వినుకొండ శ్రీనివాస మూర్తి, రఘు రామాచార్యులు, వాణి, వంశీ ప్రియ పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన 94వ బూత్ కన్వీనర్, కార్వేటినగరం మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఏకవీర సేవా ఫౌండేషన్ మహిళా విభాగం తరపున రామచంద్రపురం మండలం పిల్లారికోన ఎస్‌టికాలనీలో మహిళలు ఆడపిల్లల సంరక్షణ కార్యక్రమం చాలా బాగా జరిగింది. దానిలో భాగంగా మహిళలకు, ఆడపిల్లలకు సానిటరీ నాప్కిన్స్ 6 నెలలకు పంపిణీ చేయబడింది. డాక్టర్. లావణ్య నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చాల బాగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దీప, నాగస్వప్న, తేజ, రూప పాల్గొన్నారు.



## సూళ్లూరుపేట ప్రజలకు సరఫరా చేసే నీరు ఇలా

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ప్రజలకు ఇచ్చే నీరు ఎర్రగా చిలుం వాసన ఈ నీటితో కనీసం వాడుకునేందుకు కూడ పనికి రావడం లేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేట ప్రజలకు కావలసింది గ్రేటర్ సూళ్లూరుపేట అనే హోర్డింగ్‌లు ఐలవ్ సూళ్లూరుపేట కాదు. మీరు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇస్తే చాలు అంటున్న పట్టణ ప్రజలు ఇదంతా ఎక్కడో కాదు సూళ్లూరుపేట మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు ఆర్య భట్ట నగర్ నందు గత కొంత కాలంగా ఎర్రటి రంగుతో వస్తున్న నీరు దేనికి ఉపయోగ పడటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇక నైనా పాలకులు, అధికారులు, చొరవ తీసుకొని ప్రజలకు ఉపయోగపడే నీటిని అందించాలని కోరుతున్నారు.



## నేడు విద్యుత్ అంతరాయం

**నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈఈ ఎన్.శివశంకర్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్‌లో ఓవర్ లోడ్ కారణంగా 11కేవీ కొత్తలైన్ ఏర్పాటు, మరమ్మత్తుల కొరకు మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈఈ ఎన్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నాయుడుపేట పట్టణం లోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి మార్కెట్ ఫీడర్ అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. నాయుడుపేట పట్టణంలోని తేజ సెంటర్, మంగపతి నాయుడు నగర్, కుమ్మరివీధి, బేరిపేట, ఆర్ముగనగర్, రజకుల కాలనీ,మార్కెట్ వీధి,శివాలయం వీధి, చిన్న దర్గా రోడ్, బ్రాహ్మణ వీధి,గిండివారి తోట, బజార్ వీధి , గరిడి వీధి, విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖఅధికారులకు సహకరించాలని కోరారు.

# ఉగ్రవాద దాడులకు నిరసనగా వాకర్స్ కొవ్వొత్తుల నిరసన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కాశ్మీర్ పహల్గావ్‌లో భారత టూరిస్ట్‌లపై పైసాచికంగా దాడులు చేసి హతమార్చిన పాకిస్తాన్ తీవ్రవాదులపై భారత్ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించాలని కోరుతూ ఆదివారం తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది.తీవ్రవాదుల చేతిలో హతమైన భారతీయులకు జోహార్ అంటూ నివాళులర్పించింది. పాకిస్తాన్ ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.భారత ప్రభుత్వం ఇటువంటి దుశ్చర్యలపై ఉక్కు పాదంతో అణిచివేయాలని అందుకు భారతీయులంతా సంపూర్ణ మద్దతు తెలియజేస్తారని వక్తలు పిలుపునిచ్చారు. మున్సిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీనాథ్, కార్యదర్శి చంద్రకాంత్, గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, కే.దేవప్రసాద్ బీవీ.కేశవులు ఉదయార్, కోలా లక్ష్మీపతి, భక్తవత్సలం, టీ.దాసు,వెంకట ముని, మునిబాబు,గురునాథ్, మస్తాన్, రాజేశ్వరి ఆధ్వర్యంలో తిరుమల బైపాస్ రోడ్‌లోని ప్రకాశం మున్సిపల్ పార్కు నుండి లీలామహల్ సర్కిల్ వరకు నల్ల బ్యాడ్జీలు తరించి కొవ్వొత్తులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం లీలామహల్ సర్కిల్ వద్ద కొద్దిసేపు కాశ్మీర్లో మరణించిన భారతీయులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ బాబు, కొత్తపల్లి మునిరత్నం, బలరామిరెడ్డి, కొత్తపల్లి శంకరయ్య, వెంకటరమణయ్య శెట్టి, సుబ్బయ్య, భాస్కర్, సత్యమహేష్, వెంకటేష్, మధు పాల్గొన్నారు.




## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కాశ్మీర్ పహల్గమ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి హేయమైన చర్య అని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు అన్నారు. పెళ్లకూరులోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు సృష్టించిన మరణకాండ దేశం మొత్తాన్ని కన్నీటి సంద్రంలో ముంచి వేసింది అన్నారు. ఈ దాడిలో 28 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడులకు కచ్చితంగా భారత ప్రభుత్వం సమాధానం చెబుతుందన్నారు. 140 కోట్ల జనాభ ఈ ఉగ్రదాడి వ్యతిరేకంగా కలిసి కట్టుగా భారత ప్రభుత్వానికి నిలవాలన్నారు. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరే విధంగా ఘనమైన నివాళులు అర్పించారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆదివారం అన్ని సేవల ద్వారా రికార్డు ఆదాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆదివారం వివిధ రకాల సేవలు. దర్శనాలు, ప్రసాదాలు ,వసతి సముదాయాలు, విరాళాలు ద్వారా మునుపెన్నడూ లేనివిధంగా సాయంత్రం గం. 6ని.ల వరకు 1,02,62,356 రూపాయలు వివిధ సేవలు దర్శనాలు ఇతరత్రా ద్వార దేవస్థానంనకు రాబడి రావడం జరిగింది. రాహు కేతు పూజలు రికార్డ్ స్థాయిలో 8,766 రాహు కేతు పూజలు భక్తులు జరుపుకోవడం జరిగింది. ఆదివారం స్వామిఅమ్మ వార్లను 26,392 మంది భక్తులు దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా శాసన సభ్యులు బొజ్జల సుదీర్ రెడ్డి ముందస్తు సూచనలతో కార్య నిర్వాహణాధికారి టి బాపిరెడ్డి ఉదయం నుంచి అన్ని విభాగాలు సందర్శిస్తూ ఇతర అన్నివిభాగాలు దేవస్థాన సిబ్బంది సహకారముతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మెరుగైన సేవలుతో కూడిన సుదర్శనం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఈరోజు రాబడి మునుపేనుడు లేదని కార్యనిర్వాహన అధికారి టి బాపిరెడ్డి ప్రకటనలో తెలిపారు.



# చిట్టమూరు-తిరుపతి ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

**ప్రయాణికుల మెరుగైన సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**గణపర్తి కిషోర్ నాయుడు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని మండల కేంద్రమైన చిట్టమూరు నుండి తిరుపతి వరకు ఆర్టీసీ బస్ సర్వీస్‌ను తిరుపతి ఆర్ఎం, నరసింహులు,వాకాడు డిపో మేనేజర్ పెంచలయ్యలతో కలిసి ఆదివారం తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పచ్చ జెండాను ఊపి బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. చిట్టమూరు నుండిమండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంట వరకు స్థానిక అధికారులు,నాయకులతో కలిసి బస్‌లో ప్రయాణించారు. కిషోర్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాసమస్యల పరిష్కారానికి పనిచేస్తుందన్నారు. ప్రయాణికుల మెరుగైన సేవలు కోసం చిట్టమూరు నుండి తిరుపతి వరకు బస్ సర్వీస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం చిట్టమూరు- తిరుపతి సర్వీసు కొన్ని కారణాల రీత్యా రద్దయిందని గుర్తు చేసిన ఆయన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో ప్రస్తుతం తిరుపతి- చిట్టమూరు బస్ సర్వీస్‌ను ఆర్ఎం, డిఎంల చొరవతో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయి కార్యాలయాలకు అర్జీ దారులు వెళ్లేందుకు, తిరుపతిలోని పలు ఆసుపత్రిలో వైద్య సేవలకు రోగులు, బంధువులు వెళ్లేందుకు ఈ బస్ సర్వీసు ఉపయోగంగా ఉండనుందన్నారు.ఈ సర్వీసు రోజుకు 2 ట్రిప్పులు కోట నుండి వయా చిట్టమూరు,నాయుడుపేట మీదుగా నడవనుందన్నారు.ఉదయం 6గంటలు, మధ్యాహ్నం 12 గంటలకు కోట నుండి బయలుదేరే ఈ సర్వీసు ఉదయం 6:30 గంటలకు,మధ్యాహ్నం 12:30 గంటలకు చిట్టమూరు నుండి బయలుదేరనున్నట్లు తెలిపారు.ఈ బస్సు తిరుపతిలో ఉదయం 9గంటలు, సాయంత్రం 6గంటలకు తిరిగి బయలుదేరి కోట వరకు నడపనున్నట్లు తెలిపారు. ఈ బస్సు తిరుపతి బస్టాండ్ నుండి స్విమ్స్,రుయా ఆసుపత్రుల వరకు రోగుల సౌకర్యార్థం 5 రూపాయల చార్జీతో ప్రయాణించే అదనపు సౌకర్యాన్ని కల్పించినట్లు కూడా తెలియజేశారు. ఈ ప్రాంతం వారు ఆర్టీసీ వారు కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్య, మండల స్థాయి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి

**- వైకాపా హయాంలో ఫిష్ ఆంధ్ర పేరిట కోట్లు ఖర్చు దండగ**
**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాకతో మత్స్య కారుల దశ మారాతున్నదని వేటనిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగిందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు లోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేటవిరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని 10వేల నుంచి 20వేలకు పెంచడం జరిగిందన్నారు. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరనుందని తెలియజేశారు. మత్స్యకార కుటుంబాలు టీడీపీకి అండగా నిలబడ్డాయని వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయంగా వారి అభివృద్ధికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చు చేస్తే ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు.2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని వివరించారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టడమే గాక వలలు పడవలు ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చిన తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇక వారి సంక్షేమం కోసం రాష్ట్రంలోని 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించడం మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీగా ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలుండగా చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉండడం 32 శాతం మత్స్య సంపద ఇక్కడి నుంచే ఎగుమతులు జరుగుతొందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. మత్స్య కారుల సేవలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని చెప్పు కొచ్చారు.




## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.50 కోట్ల విరాళలం

**తిరుమల, మేజర్‌న్యూస్:** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.50 కోట్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఇటీవల విరాళంగా అందించింది.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆ సంస్థ జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్, రీజనల్ హెడ్ ఈ.వెంకటేశ్వర్లు విరాళం చెక్కును అందజేశారు.

## కన్న తల్లిని చిత్ర హింసలు పెడుతున్న కొడుకు.. స్పందించిన ఎస్.ఐ. బ్రహ్మ నాయుడు...



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** అమ్మ అనే రెండు అక్షరాలు మన మరణం వరకు శాశ్వితంగా గుర్తు ఉండి పోతుంది. అమ్మా అనే పిలుపు లో ఉండే తియ్యని తనం అమ్మ అంటే దైవం తో సమానం సమానం అమ్మ బిడ్డకు జన్మను ఇవ్వాలంటే నెలలు తమ కడుపులో మోసి నొప్పులు భరించి భూమి మీదకు తీసుకు వచ్చి పెంచి పెద్ద చేసి న తల్లి ని వృద్యాపం లో ఉన్న తల్లి ని చిత్ర హింసలు కు గురి చేస్తూ పిడుగుద్దులు, తల ని గోడ కేసి కొడుతున్నా ఓ పార్టీ నాయకుడు..ఇది షోషల్ మీడియో లో చక్కర్లు కొట్టడంతో స్పందించిన సూళ్లూరుపేట ఎస్.ఐ. బ్రహ్మ నాయుడు ఆమె ను హక్కున చేర్చుకున్నారు. ఇది ఎక్కడో కాదు సుమా మన సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం లోని సూళ్ళూరు. నాగరాజపురంలో చోటు చేసుకుంది. ఒకరికి చెప్పొ లసిన నాయకుడే తన తల్లి అన్న సంగతిని మరచి సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆమెపై దాడి చేయడం ఇరుగు పొరుగు మందలించిన అంతా నా ఇష్టం అన్న రీతిలో ప్రవర్తించిన ఇతని పై తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరుక్రైమ్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు చిత్తూరు నగరం లోని ఏ ఆర్ పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు.

## జగనన్న కాలనీలోని అవినీతిని అధికారులు బహిర్గతం చేయాలి

**జనసేన పార్టీ నాయకులు తపసిమురళి రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిమండలం, తొండవాడ పంచాయతీ, జగనన్న కాలనీ లోని అవినీతిని అధికారులు బహిర్గతం చేయాలని జనసేన పార్టీ సీనియర్ మండల నాయకుడు తపసి మురళి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని ఆట కట్టించవలసిన అధికారులు నిద్ర పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. చంద్రగిరి మండలంలోని, శానంబట్ల, తొండవాడ పంచాయ తీలలో, గత వై యస్ ఆర్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు, జగనన్న కాలనీ పేరుతో రైతులు నుండి భూములు కొనుగోలు చేసి, కాలనీ ఏర్పాటు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా ,ఈ కాలనీ ఏర్పాటుతో వైయస్ఆర్ నాయకులు, అప్పటి రెవిన్యూ అధికారులు కు ఈ కాలనీ ఏర్పాటు ఓ వరంలా తయారై చారిత్రాత్మకచంద్రగిరిలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడి కోట్లకు కోట్లు వెనకేసుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయన్నారు. ఏ క్యాటగిరి భూమినైనా ఎక్కువ నగదు వచ్చే క్యాటగిరీలో చేర్చి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్టు సమాచారం. ఇందులో ప్రధాన పాత్ర పోషించిన, సదరు కాలనీ కి చెందిన ఓ పంచాయతీ నాయకుడైతే, అవినీతి సొమ్ము స్థానికంగా పెట్టబడి పెడితే పట్టుబడతామని, బినా మీల పేర్లతో భూములు, అపార్ట్మెంట్లు కొనుగోలు చేసి, జల్సాలు చేస్తున్నట్లు స్థానికులు నా దృష్టికి తీసుకు వచ్చినారని ఆయన తెలిపారు. సదరు నాయకుడి నోటి కి భయపడి నోరు మెదపలేని పరిస్థితిలో ఉంటున్నట్లు స్థానికులు అన్నట్లు వారు తెలిపారు. ఇతరుల చూపు ప్రభుత్వ భూమిపై పడితే ఈ వైయస్సార్ సిపి నాయకుడు పూనకంతో ప్రభుత్వ భూమిని కాపాడలేరా అంటూ రెవిన్యూ అధికారులపై ఊగిపోతూ వారిని బెదిరిస్తూ మండిప డుతున్నాడు. తాను కూడా తొండవాడ స్వగ్రామానికే చెందినవాడినే అనితెలిపారు.జగనన్న కాలనీ లో జరిగిన అవినీతి ని, వెలుగులోకి తేవడానికి ఆర్టిఐ యాక్ట్ ప్రకారం వివరాలు సేకరించి, అవినీతిని అంతమొందించి , ప్రభుత్వం ఖజానాను గండి కొట్టిన అవినీతి సొమ్మును కక్కించి ,ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తామని ఆయన అన్నారు.

## కోళ్ల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- జిల్లా కోళ్ల రైతుల డిమాండ్**



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** కోళ్ల పెంపకం చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోళ్ల రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం గంగమ్మ గుడి దేవస్థానాలు ఆవరణంలో జిల్లా కోళ్ల రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోళ్ల ఫామ్ లో రైతులకు, కంపెనీవారు గిట్టుబాటు ధర కల్పించలేదని, కోళ్ల రైతులను ఇబ్బందులకి గురి చేస్తున్నారు. ప్రభుత్వము మాపై దయ ఉంచి కోళ్ల రైతులకు గిట్టుబాగా ధర కల్పించాలని, కంపెనీ వారికి డిమాండ్ చేశారు. కోళ్ల ఫామ్ లో పెట్టుబడి ఎక్కువ పెట్టడం వలన, లాభాలు లేక, కోళ్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. కంపెనీవారు. గిట్టుబాటు ధర పెంచా లని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాగరత్నం, చెంగమ్మ నాయుడు, లోకనాథరెడ్డి, నాగరాజు, కిషోర్, గజేంద్రన్, తిరుమలేష్, శశిధ చౌదరి, కుమార్, ఢిల్లీ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో ఏప్రిల్ 29న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయంలో మే 5 నుండి 13వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం 8 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 11 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

**ఆలయ చరిత్ర :** చిత్తూరు జిల్లా గంగవరం (మం) కీలపట్ల గ్రామంలో వెలసిన శ్రీ కోనేటిరాయ స్వామి దేవాలయం అతి పురాతనమైన చారిత్రక ప్రసిద్ధి కలిగిన దేవాలయం. ఈ స్వామి వారిని భృగు మహర్షి ప్రతిష్ట చేసి ఆరాధించగా, పాండవ మధ్య ముడు అర్జునుడి ముని మనవడు జనమేజయ మహారాజు గుడి కట్టించారు. తర్వాత కాలంలో చోళ, పల్లవ, విజయనగర సామ్రాజ్య ధీశుల ఏలుబడిలో విశేష పూజలు అందుకుని తర్వాత మహమ్మ దీయుల దండయాత్రలకు భయపడి గ్రామస్తులు స్వామి వారిని కోనేటిలో దాచి ఉంచారు. ఆ తర్వాత కాలంలో చంద్రగిరి సంస్థాన ధీశుల సామంతులు శ్రీ బొడికొండమ నాయుడు గారికి కలలో సాక్షాత్కరించి కోనేటిలో ఉన్న స్వామివారిని తిరిగి ప్రతిష్టించమని కోరినారు. ఆ విధంగా కోనేటి నుండి ప్రతిష్ట చేయబడి శ్రీ కోనేటి రాయ స్వామిగా ప్రసిద్ధి చెందినారు.అన్నమయ్య కీర్తనలలో శ్రీ కోనేటిరాయ స్వామి ఆలయం ఈ గ్రామంలో మాత్రమే ఉన్నది. కోరినదే తడవుగా కొండంత వరములను ప్రసాదించే శ్రీ కోనేటిరాయ స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ వైఖానస ఆగమోక్త ప్రకారముగా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.



## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షల విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** చెన్నైకు చెందిన పాన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆదివారం శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించింది.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆ సంస్థ సీఎండీ ఎం.పొన్నుస్వామి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యప్రకాశ్ విరాళం చెక్కును అందజేశారు. ఈ విరాళాన్ని శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టులో భాగమైన శ్రీవేంకటేశ్వర అపన్న హృదయ పథకానికి వినియోగించాలని దాత అదనపు ఈవోను కోరారు.



## అపోలో లీజు రద్దు చేసేంత వరకు పోరాడుతాం

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో సంస్థకు ఇచ్చిన లీజును ప్రభుత్వం రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని చిత్తూరు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం తెలిపారు. ఆదివారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా అపోలో వైద్య సంస్థలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అపోలో వైద్య సంస్థల యాజమాన్యం ప్రభుత్వాన్ని మోసం చేసి రోగులను ప్రాణాలతో చెలగాటమాడుతోందని తెలిపారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయం మరొకరికి జరగరాదనే ఉద్దేశంతో అపోలో పై యుద్ధం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి అపోలో లీజును వెంటనే రద్దు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు రవీంద్ర రాజు ప్రభుత్వాన్ని కోరారు. చిత్తూరు నగరంలో ప్రజా అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శోభారాణి తెలిపారు.

# నక్షతో భూతగాదాలకు చెక్ : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** నక్ష పైలెట్ ప్రాజెక్ట్ కింద తిరుపతిలో డ్రోన్ సర్వేను ఆదివారం ఉదయం వినాయకసాగర్‌లో జెండా ఊపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. డ్రోన్ సర్వే తీరును అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. డిజిటల్ ఇండియా ల్యాండ్స్ రికార్డ్ మానిటరింగ్ ప్రొగ్రాం క్రింద కేంద్ర ప్రభుత్వం నక్ష ప్రాజెక్ట్ కింద తిరుపతిని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది ప్రాంతాలు నక్ష ప్రాజెక్ట్‌కు ఎంపికైనట్లు ఆయన చెప్పారు. నక్ష ప్రాజెక్ట్ కింద జరగనున్న డ్రోన్ సర్వేతో ఆక్రమణలకు చెక్ పడుతుందని ఆయన తెలిపారు. దీంతో నగరంలోని చెరువులు, గుంటలు, కాలువల ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని ఆయన చెప్పారు. దీంతో నీటి నిల్వలు పెరగడమే కాకుండా కాలుష్య నియంత్రణకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ళలో రీసర్వే పేరుతో భూతగాదాలు పెరిగిపోయాయని ఆయన చెప్పారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత నక్ష ప్రాజెక్ట్ తో సాధ్యమౌతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రోన్ సర్వే విజయవంతానికి రెవెన్యూ, ప్లానింగ్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ అమరయ్య, ఏసిపి బాలాజీ, జనసేన నాయకులు మంత్రి పురుషోత్తం, మధులత, ఆదం సుధాకర్ రెడ్డి, కెఎంకె లోకేష్, పగడాల మురళీ, ఆముదాల వెంకటేష్, మునస్వామి, లోకేష్, వంశీ, ఆళ్వార్ మురళీ, వెంకటేష్ రాయల్, బాలాజీ, హేమంత్, టిడిపి నాయకులు ఊట్ల సురేంద్ర నాయుడు, చిన్ని, నరేష్ తదితరలు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మారని విద్యాబోధన తీరు!

### - దాసుకుప్పం జడ్పీ హైస్కూల్లో పదిలో ఉత్తీర్ణత 24 శాతమే

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యా బోధన తీసికట్టుగా మారిందన్న ఆరోపణలు




వినిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఇది కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగా దాసుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలకు సంబంధించి 34 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా ఇందులో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.మిగిలిన 26 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్టు సంబంధిత విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ స్కూల్లో 9 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.వీరు నెల నెల వేలకు వేలు వేతనాలు పొందుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పెంచడంలో విఫలమవుతున్నారు. పైగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయుల దృష్టిసారించి విద్యా సామర్థ్యాలను పెంచాలన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.అయితే ఆ దిశగా ఉపాధ్యాయులు దృష్టి సారించక పోవడంతో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పడిపోయినట్లు పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించి 88 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 43 మంది ఫెయిల్ అయ్యారు. కేవలం 45 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.అలాగే ఇరుగుళం జడ్పి ఉన్నత పాఠశాలకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 45 శాతం ఉత్తీర్ణులయ్యారు.49 మంది పరీక్షలు రాయగా కేవలం 27 మంది విద్యార్థులు మాత్రం ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ కూడా ఏమి చేస్తున్నారు కానీ,విద్యాబోధనపై దృష్టి సారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై స్పందించి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధ్యాయులను కూడా బాధ్యత చేయాల్సి ఉన్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నేడు కుప్పం పట్టణంలో 144 సెక్షన్

### - శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎలక్షన్ సందర్భంగా నేడు 144 సెక్షన్ (163 బిఎన్ఎస్ఎస్), సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నట్లు కుప్పం పోలీసులు ప్రకటించారు.144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు అంతకన్నా ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదు.ఈ మునిసిపల్ ఎలక్షన్ సందర్భముగా కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రజలు తప్ప బయట ప్రజలకి అనుమతి లేదు. అలా ఎవరైనా కుప్పం పట్టణంలో బయట వ్యక్తులు ఉండిన యెడల మరియు నలుగురు అంతకన్నా ఎక్కువ మంది గుమిగూడి ఉండినచో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని కుప్పం పోలీసులు తెలిపారు.పోలీసులు ప్రకటించిన నియమాలను అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తప్పక పాటించాలని కోరారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఉందని కుప్పం పోలీసులు వెల్లడించారు. కుప్పం పట్టణంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు 24 గంటలపాటు నిఘా ఉంచనున్నారు.

## వైభవంగా అగ్నిగుండ ప్రవేశం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొరవ మహాభారతం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిగుండ ప్రవేశం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం దుర్యోధన వద కార్యక్రమం నిర్వహించారు. దుర్యోధనుని వధ అనంతరం దుర్యోధనుని మట్టి ప్రతిమను ప్రజలు తీసుకుని ఇళ్లల్లో దాచుకున్నారు. సాయంత్రం ద్రౌపది దేవి అమ్మవారు అగ్నిగుండ ప్రవేశం చేయడంతో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు. అగ్నిగుండ ప్రవేశంతో ఉత్సవాలు ముగిసాయని కార్యనిర్వహకులు తెలియజేశారు.

## బిజెపి ఎక్స్ ఆర్మీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

**తిరుపతి పొలిటికల్, మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో సృష్టించినటువంటి ఉగ్రదాడులను ఖండిస్తూ తిరుపతిలో అన్నమయ్య సర్కిల్ వద్ద బిజెపి ఎక్స్ ఆర్మీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి పాకిస్తాన్ వాళ్లని మనం ఊరికే వదిలేస్తే ఇలాంటివి ఇంకా ఎన్నో సృష్టించే అవకాశం ఉంటుందని వాళ్లని ఊరికే వదిలిపెట్టకూడదని కోరారు టిడిపి నాయకులు శ్యాంబాబు ఎక్స్ ఆర్మీ పరమేశ్వర్ రెడ్డి మరియు ఎక్స్ ఆర్మీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ మందలపు మోహన్ రావుకు లైఫ్ టైమ్ అచివ్ మెంట్ అవార్డు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తెలుగుదేశం పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాలో బలోపేతం చేయడంలో మందలపు మోహన్ రావు కీలక పాత్ర వహించారు. చిత్తూరు ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలుపొందటంలో ముందలపు మోహన్ రావు పాత్ర ఎంతో కీలకంగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించిన తిరుపతి సిటీ ఛాంబర్ మందలపు మోహన్ రావుకు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును అందజేశారు. మహతి ఆడిటోరియంలో ఆదివారం తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సామాజిక సేవకులు మందలపు మోహన్ రావుకు దుశాలవతో ఘనంగా సత్కరించి లైఫ్ టైం అచీవ్మెంట్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, పరసారత్నం, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి సిటీ చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, సిటీ ఛాంబర్ చైర్మన్ కేఎస్ వాసు, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత సత్యనారాయణ (బాబు) పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థలో పని చేస్తున్న సభ్యులు కుటుంబీకులకు వేసవి తాపాన్ని రక్షణ పొందే విధంగా కూలర్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్పింగ్ హాండ్స్ సభ్యుల కుటుంబీకులకు కూలర్లను అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ.. దాదాపు పది సంవత్సరాలుగా శ్రీకాళహస్తి పట్టణంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, నేడు వారి సంస్థలో పని చేస్తున్న కుటుంబ సభ్యులు వేసవి తాపాన్ని తట్టుకోవడానికి కూలర్లను వితరణ చేయడం హర్షించదగ్గ విషయం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ కు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్,చిరంజీవి,సురేష్ బాబు హెల్పింగ్ హాండ్స్ అన్సర్,గరికపాటి రమేష్, కోళ్ల హరి, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**కే వి బి పురం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో రష్ మల్టీ సూపర్స్ హాస్పిటల్స్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని జరపటం జరిగింది. ఇందులో భాగంగా రష్ హాస్పిటల్ వారు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పల్మనాలజీ, కిడ్నీ, గ్యాస్ట్రిక్ సమస్యలు గురించి చూడడం,లేజర్ ట్రీట్మెంట్ వంటి అత్యాధునిక సాంకేతిక ఆపరేషన్ల గురించి అందరికీ తెలియజేయడం జరిగింది. పేద మధ్య తరగతి కుటుంబాలకు అత్యాధునిక మెరుగైన వైద్యం అందిస్తూ తమ రష్యా హాస్పిటల్ ఎప్పుడు అండగా నిలుస్తుందని రష్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. అలాగే వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన కేవీబి పురం మండల ప్రజలకు మరియు వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ ఎం కిషోర్ డాక్టర్ కె శివ జ్యోతి పిఆర్వో సుబ్రహ్మణ్యం సుమతి మీనా కుమారి మరియు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి వెంకట కృష్ణయ్యకి అలాగే సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



## కారు-ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తికి తీవ్రగాయాలు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్తుకూరు క్రాస్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గల్లావారిపల్లికి గ్రామానికి చెందిన ఓవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పుంగనూరు నుండి పలమనేరు వైపు వస్తున్న కారు పెద్దపంజాణి నుండి పుంగనూరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ముత్తుకూరు క్రాస్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో మండలంలోని కొలతూరు గ్రామపంచాయతీ గల్లావారి పల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు జ్యోతిష్ గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.



## పది సప్లిమెంటరీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలంలోని అన్ని ప్రభుత్వ హై స్కూల్ పాఠశాలలలో 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే నెలలో జరగబోవు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ కు సంబంధించి 28 వ తేదిన ఉదయం 9 గంటలకు సోమవారం జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారిణి శాంతి, మండల విద్యాశాఖ అధికారి (2) ముని మునిరత్నం తెలియజేశారు. కనుక విద్యార్థులు ఈ తరగతులకు తప్పక హాజరై పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జనసేన పార్టీ నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జమ్మూకాశ్మీర్ పెహల్గాన్‌లో జరిగిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. మన భారతీయులుపైన ఉగ్రవాద చర్యను ఖండిస్తూ వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని విడిచి పెట్టకుండా హత మార్చాలి. అని మన భారతీయులపై జరిగిన 28 ఎనిమిది మందిపై జరిగిన దాడిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది వారికి కన్నీటి వీడ్కోలు పలుకుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం తరఫున జనసేన నాయకుడు మీ మైనంపాటి చలపతి కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్. చెంచు శేఖర్. అను బాయ్. మస్తాన్. అంకయ్య. సాదిక్. ఫయాజ్. ఖాదర్బాషా. రాజు. తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయాలని విద్యార్థి మృతదేహంతో ధర్నా

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని గంగవరం వద్ద ఓ ప్రైవేటు కళాశాలలో శాంతిపురం మండలం గెసిక పల్లెకు చెందిన యోగేష్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకుంటున్నాడు. ఇటీవల పరీక్షా ఫలితాలలో ఆ విద్యార్థి ఫైల్ అవడం జరిగింది. విద్యార్థి హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకోవడం జరిగింది. ఆ విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి న అనంతరం ఆసుపత్రి వద్ద నుండి రోడ్డు మార్గం గుండా శవాన్ని చేతులపై మూసుకొని కాలేజీ వద్ద వరకు వచ్చి రోడ్డుపై శవాన్ని పెట్టి ధర్నా నిర్వహించారు. డి.ఎస్.పి ప్రభాకర్ మృతి చెందిన వారి తల్లిదండ్రులకు, వారి బంధువులకు న్యాయం చేస్తామని తెలపడం జరిగింది. మృతుని





బంధువులు తల్లిదండ్రులు మాకు న్యాయం కావాలి అంటూ నినాదాలు చేశారు. ఎస్. బి సీఐ భాస్కర్ వచ్చి వారి తల్లిదండ్రులతో చర్చించి కళాశాల లోని హాస్టల్ లో ఉన్న గది వద్దకు వారి తల్లిదండ్రులను తీసుకువెళ్లి చూపించడం జరిగింది. ఈ ధర్నా వలన ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎటికేలకు పోలీసులు వారికి సద్ది చెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. కాలేజీ యాజమాన్యం తమ వద్దకు వచ్చి మాట్లాడకపోవడం చాలా దారుణం అన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుండి శవాన్ని తీసుకు వెళ్ళేది లేదంటూ మృతుని బంధువులు భీష్మించుకొని రోడ్డుపై శవాన్ని పెట్టి నారు. కళాశాలలోకి వెళ్లిన డీఎస్పీ, సీఐ, ఎస్ బి, సి ఐ వచ్చి మృతుని కుటుంబానికి ఏమి చెప్తారు అంతవరకు వేచి చూడవలసిన పరిస్థితి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక వివాదంలో నలుగురికి గాయాలు

**పుంగనూరు మేజర్ న్యూస్:** రాయల చెరువులో ఇసుక వివాదంలో నలుగురికి గాయాలు ఆయన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మండలంలోని కమతంపల్లికి చెందిన ప్రసాద్, శ్రీనివాసులు, మునిరాజా గిరిపై మంగళంకు చెందిన లోకేష్,సూరి విజయ్ అనుచరులు కలిసి దాడి చేశారు దాడిలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







## డా.తిప్పారెడ్డికి ఉగాది -2025 పురస్కార అవార్డు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తిరుపతి సిటీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తమ 28 వ వార్షోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులకు 2025 – ఉగాది పురస్కారాలు అందజేసే కార్యక్రమం తిరుపతి మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. గత 28 సంవత్సారాలుగా 1220 కార్యక్రమాలు నిర్వహించి 3,50,000 మంది ప్రముఖులకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అరుణ శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యేలు మోహన్ సుగుణమ్మ , ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ చేతుల మీదుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించి, అందరి ఆదరాభిమానాలు పొందుతున్న తిరుపతి లోని డా.అంబేద్కర్ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్, తిప్పారెడ్డికి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ తను చిన్నతనంలో తన తండ్రి కోర్టు వ్యవహారంగా పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకుని సివిల్ కేసులలో పడుతున్న బాధలను చూసి మనసు చెలించి చిన్నప్పుడే ఏదో ఒకటి సాధించాలి అని నిర్ణయించుకొని లాలో మంచి ప్రావీణ్య సంపాదించాలని సివిల్ కేసులపై ఎక్కువ మక్కువ చూపి మంచి లాయర్ గా పేరుపొందాలని అనుకొని ,అలా తన లా డిగ్రీ యందు పీజీని కంప్లీట్ చేసి సివిల్ లాయర్ గా మంచి పేరు వచ్చిందని తర్వాత సమాజానికి మనం ఏం చేయాలనే ఆలోచన రావడంతో ఒక కాలేజీ ని కట్టి తన వంతు సహాయంగా విద్యార్థులకు మేలు చేయాలని దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ లోనే నెంబర్ వన్ స్థానంలో కాలేజీ నడుపుతున్నానని పేద విద్యార్థులకు తనవంతు సహాయంగా ఫీజుల్లో రాయితీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా మరెన్నో మంచి పనులు చేయాలని కూడా తన ఆలోచనలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో టిటిడి మాజీ బోర్డు నెంబర్ పొకల అశోక్ కుమార్, యం ఆర్ ఎస్ శ్రీనివాస్, అన్నా అనిత, డాక్టర్ అర్చన, ఎల్ వెంకటరమణ, డాక్టర్ పి గోపాల్, హరినాథ్, సరళ, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఫౌండర్ అయూబ్ ఖాన్, ప్రెసిడెంటు చైర్మన్ వాసు, సెక్రటరీ షణ్ముగం వైస్ ప్రెసిడెంట్ స్టాండ్లీ, స్వామి కరుణానిధి స్వరాజ్ లక్ష్మి, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి మహాభారతంలో అర్జునుని తపస్సు

**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:**

మండలంలోని సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారి దేవాలయంలో 7 రోజులుగా అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతున్నది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు అర్జునుని తపస్సు నిర్వహించబడింది. అర్జునుని వేషధారణలో 22 మెట్లు తపస్సు ఎక్కి ఒక్కొక్క మెట్టుకు ఒక పాట పాడుతూ, భక్తులకు అర్జునుడు కనువిందు చేశారు. పిల్లలు లేని మహిళలు తపస్సు దగ్గర చన్నీటి స్థానంతో బిడ్డలు పుట్టేందుకు వరాలు కోరారు.ఇందులో భాగంగా గుండ్ల కట్టమంచి,నల్ల సిద్ధనపల్లి, కేజీ సత్రం, చీకూరిపల్లి, కల్లూరిపల్లి, కాటప్పగారి పల్లి, బోడబండ్ల,మహాసముద్రం, కొత్త గొల్లపల్లి, కుమ్మరపల్లి, మోర్ధానపల్లి గ్రామాల వారు కలిసి ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ మహాభారతానికి హరికథ గాన కోకిల, నాట్య మయూరి నవరసాభినయ హరికథ కురాలు గీతాంజలి ప్రతిరోజు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హరికథ భక్తులకు ఇంపుగా చెప్పబడుచున్నది.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి, రామయ్య టిడిపి యువ నాయకుడు హరి, సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్,సురేంద్ర నాయుడు, పెరుమాళ్, టి. మోహన్, భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, కన్నయ్య యాదవ్,నాగరాజు యాదవ్, చీకూరుపల్లి సి.నాగరాజు, తదితర మండలంలోని గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తిలో సమ్మర్ కంప్యూటర్ కోర్స్ ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధి 7 గంగమ్మలు గుడి పక్కన యువతీ యువకులకు కంప్యూటర్ కోర్సు ప్రారంభించడం అయినది నిర్వాహకులు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఫండమెంటల్ ఆఫ్ కంప్యూటర్ కాల పరిమితి: 15 రోజులు 2 ఫండమెంటల్ ఆఫ్ వెబ్ డిసైన్ కాల పరిమితి 15 రోజులు ఉంటుందని తెలిపారు. అతి తక్కువ ధరకుపై కోర్సులు నేర్పించబడును అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తగిన విధంగా ఏపరీక్ష రాయలన్న తప్పక కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఎంసెట్, ఈసెట్, పాలి సెట్, జేఈ మెయిన్స్ లేదా ఏ ఉద్యోగాలు చేయాలన్న తప్పక కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి అని తెలిపారు.

# రైతులకు దక్కని సాగు నీరు..

## నెర్రి కాలువ నీరు కాళంగి పాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట, తడ. మండలాల్లోని రైతులవ్యవసాయ భూములకు సాగునీరందించే నెరి కాలువ ఆక్రమణలకు గురి కావడం ఒక వంతు అయితే రెండవది చెత్త, చెదారం చేరిపోయినప్పటికి పూడిక తీయక పోవడం మరో సమస్యగా మారింది. ఈ నెర్రి కాలువ దొరవారి సత్రం మండలం తనియాలి సమీపంలో కాళంగినది నుంచి సుమారు 16 కిలో మీటర్లు దాక వ్యవ శాయ నీరు వస్తుంది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలు కురవడంతో సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న లూథరన్ చర్చ్ వెనుక భాగంలో నెర్రి కాలువకు గండిపడి చర్చకి సంబంధించిన కమ్యూనిటీ హాల్ కూడ కొంత నష్టం జరిగింది. అయితే ఇరిగేషన్ అధికారుల చొరవతో తాత్కలికంగా మరమ్మతులు చేపట్టారు. కాని మరల గుండిపడి పోవడంతో నెర్రి కాలువకు వచ్చే మంచినీరు, మరికి నీరు కలిసి కాళంగి నదిలో కలిసి పోవడంతో రైతులకు మాత్రం చుక్క నీరు పోవడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఈ కాలువ వైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. ఒక ప్రక్క కాలువకు తూర్పు బడా వ్యాపారస్తులు ఆక్రమించు కాని దర్జాగా వ్యాపారాలు చేసుకొంటు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్నప్పటికి వారికి ఆ శాఖ నుంచి కనీసం పిచ్చరికలు కూడ చేయలేని స్థితిలో ఉన్న అధికారులు ఇక పోతే కాలువకు పడమర కట్టపైన కూడ పెదలు చిన్న చిన్న గుహాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆక్రమణలు తొలిగించి నెర్రి కాలువ గండికి మరమ్మతులు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుకొంటున్నారు.



# రూట్ మార్చిన గజరాజులు

**చిన్న పాపయ్య గారి పల్లెలో ఏనుగుల బీభత్సం**

**నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ బాధితులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**పాకాల, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా పాకాల మండలం గాను పెంట పంచాయతీలో గజరాజులు హల్చల్ చేస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా గజరాజులు గుంపులు గుంపులుగా పంట పొలాలపై పరుగులు తీస్తున్నాయి. ఒకానొక దశలో అడవి నుండి గ్రామాల వైపు వస్తున్నాయి. ప్రధానంగా ఏనుగులు ఎండ తీవ్రతను తట్టుకోలేక రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో ని చెరువులో ఈత గొట్టి తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో ఆ చుట్టుపక్క ప్రాంతాల్లోని రైతులు పండించిన పట్టు, మామిడి,కొబ్బరి, బొప్పాయి, వేరుశనగ, వరి, ఫీడ్ మొక్క, ఇతరత్రా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అంతేకాకుండా రైతులు వారి పొలాల చుట్టూ వేసిన కంచెను కూడా ఇంచి వేస్తున్నాయి. దీంతో రైతులు, కౌలు రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. రైతులు పండించిన పంట నోటికి వచ్చే సమయంలో గజరాజులు ఇలా వచ్చి ధ్వంసం చేయడంతో అధిక శాతం నష్టపోతున్నామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా గత రెండు రోజుల నుంచి పాకాల





మండలం గానుగు పెంట పంచాయితీ పరిధిలోని గానుగపెంట, ధనుజ వారి పల్లి, చిన్న పాపయ్యగారి పల్లి తదితర చుట్టుపక్క ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు గజరాజుల శబ్దాలకు భయపడుతూ చివరికి తాము పండించిన పంట పొలాల దగ్గరికి కూడా వెళ్లాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఏ సమయంలో గజరాజులు తమ ప్రాణాలకు ముప్పు తెస్తాయేమోనని గుండెలను అరిచేతుల్లో పట్టుకుని దూరం నుంచి గజరాజులను చూసి పరుగులు తీస్తున్నారు. ఒకపక్క ఫారెస్ట్ అధికారులు రంగంలో దిగి గజరాజులను కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోపక్క ఏనుగులు వాటి ఇష్టం వచ్చినట్లు రైతులు పండించిన పంట పొలాల్లో తిరుగుతూ రైతులకు తీవ్రం నష్టం చేస్తున్నాయి. గానుపెంట పంచాయతీలో గవర్నమెంట్ కు చెందిన జి రమేష్, ధనుజ వారి పల్లికి చెందిన పి సోమశేఖర్, పి గురుదేవ, కే సురేందర్ రెడ్డి, బి.బాబు, ఇంకా కొద్ది మంది రైతులు నష్టపోతున్నారు. దీనిపై గానుగు పెంట గ్రామ కమిటీ అధ్యక్షులు ఈ సుబ్రహ్మణ్యం కూడా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా అటవీ అధికారులు గజరాజులను కట్టడి చేయడంతో పాటు వాటి వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సర్వే చేపించి నష్టపరిహారాన్ని ఇస్తారని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తారని ఆశిద్దాం.

# స్పెషలిస్ట్ డాక్టర్ల "దందా"

(మొదటిపేజీ తరువాయి)

అవలంబిస్తున్నారు. అదే పీసీడీ కంపెనీలు తయారు చేసే మందుల విక్రయాలు, వైద్యరంగంలో పేరుపొందిన అన్ని కంపెనీలతో సమానంగా... ఔషధాల తయారీకి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు... తాము తయారుచేసిన ఔషధాలను అమ్ముకునేందుకు అవలంబిస్తున్న అనైతిక విధానాలు రోగులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. వైద్య వ్యాపార పరిభాషలో ఇటువంటి కంపెనీలను పీసీడీ కంపెనీలుగా పిలుస్తారు. ఇటువంటి సంస్థలు తయారు చేస్తున్న ఔషధాలను సైతం అందరికీ అందుబాటులో ఉండేలా చూడాల్సిన కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థదే.



భారతదేశంలో వైద్య సేవల ఖర్చులు సామాన్య జనం భరించలేని స్థాయిలో పెరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే చాలా నివేదికల్లో స్పష్టం చేశాయి. కన్సల్టేషన్ చార్జీలు, ఎక్స్ రే, ఈసీజీ, ఎన్‌ఆర్‌ఐ వంటి రోగ నిర్ధారణ పరీక్షలతో పాటు సాధారణ రక్త పరీక్షలు సైతం ఆయా ఆసుపత్రుల్లో వైద్యులు సూచించిన చోట మాత్రమే చేయించాలని రోగులకు, రోగుల బంధువులను వైద్యులు ఆదేశిస్తున్నారు.. వీరు చెప్పిన కేంద్రాలలో ఆయా పరీక్షల ధరలు రోగుల బంధువుల్లో ఆందోళన పెంచుతు న్నాయి. వాస్తవానికి వైద్యులు సూచిస్తున్న రక్తపరీక్షా కేంద్రాలు గాని, ఇతర పరీక్షల కోసం రోగులను పంపుతున్న వ్యాధి నిర్ధారణ కేంద్రాలు కానీ పూర్తి స్థాయి అత్యాధునిక వసతులు ఉన్నవి కావు, అత్యాధునిక వసతులు ఉన్న కేంద్రాలలో సైతం లేని ధరలు... వైద్యులు సూచిస్తున్న కేంద్రాల్లో మాత్రమే ఉంటున్నాయి. ఇందులో మతలబు ఏమీ లేదు. ఆయా కేంద్రాల నిర్వహకులు వైద్యులకు పరీక్షలు చేయించుకున్న వారు చెల్లించిన మొత్తంలో 60 నుంచి 70 శాతం లో తిరిగి వైద్యులకు చెల్లిస్తుంటారు. ఇటువంటి విధానం చట్టపరంగా నేర మని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ వైద్యులు తమ స్వలాభం కోసం ఇటు వంటి అనైతిక విధానాలకు పాల్పడుతున్నారు.. ఒక వైద్యుడు రోగికి సూచించిన పరీక్షలను రోగి ఇష్టం మేరకు ఎక్కడైనా చేయించుకోవచ్చునని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు సందర్భాల్లో ఆదేశాలు ఇచ్చింది. ఈ తతంగమంతా గత దశాబ్ద కాలంగా భారీ స్థాయిలో జరుగుతోంది. ఇటువంటి అనైతిక, చట్ట విరుద్ధ విధానాలను నియంత్రించాల్సిన సంబంధిత శాఖలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటువంటి విధానాలపై ఎప్పుడైనా ప్రసారమాధ్యమాలలో వార్తలు వచ్చిన సందర్భాలలో మాత్రం ఉత్తుత్తి హడావిడి చేస్తుంటారు. రోగి తనకిష్టమైన చోట పరీక్షలు చేయించు కునే అవకాశం, స్వేచ్ఛ ఉన్నాయనే విషయం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ అంశం అందరికీ తెలియాలంటే ప్రతి ఆసుపత్రిలోనూ రోగులకు, రోగి బంధువులకు కనిపించేలా ప్రతి ఆసుపత్రిలో ఒక బోర్డును ఉంచాలని వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వవచ్చు. కానీ... వాళ్ళు ఆ పని చేయరు. ఎందుకు చేయరు అంటే... సరైన సమాధానం చెప్పరు. సాధారణంగా తిరుపతి నగరంలోని వైద్యులు కన్సల్టేషన్ ఫీజు పేరుతో తీసుకుని మొత్తం కంటే... ఒక రోగికి రోగ నిర్ధారణ పరీక్షలు చేయించడం ద్వారా వచ్చే కమిషన్లు ఎక్కువ. ఆసుపత్రులు దోపిడీ ఇంతటితో ఆగదు... ఎవ్వరూ ఆపలేరు కూడా... ఇటీవల కాలంలో వైద్య సేవలు విషయంలో వస్తున్న పెను మార్పుల కారణంగా కొన్ని ప్రత్యేకమైన వ్యాధుల చికిత్స కోసం కొంతమంది ప్రత్యేక వైద్యులు తయారయ్యారు. వీరి దోపిడీ రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా వచ్చే కమిషన్ల తో పాటు.. ఔషధాల్లో సైతం భారీ దోపిడికి పాల్పడుతున్నారు. ఔషధాలలో సాధారణంగా ఫార్మా, జనరిక్ అనే రెండు విధానాలు మాత్రమే ఉంటాయని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ వైద్యుల దోపిడీకి సహాయ పడే ఔషధ తయారీ సంస్థలలో ఇంకో రకం కూడా ఉంది. దీనిని పి.సి.డి. విధానం అంటారు. ఈ కంపెనీలు సాధారణ ఔషధ కంపెనీలతో సమానంగా ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకొని ఔషధాలను తయారు చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాదు. ఈ పీసీడీ కంపెనీలు తయారు చేసే మందుల పరిశ్రమ యజమానులు రాష్ట్రంలోని ఒక ప్రత్యేకమైన వ్యాధికి వైద్యం చేసే వైద్యులతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఆ తరహా వ్యాధులకు వైద్యం చేసే వైద్యులకు మాత్రమే ఈ మందులను అందజేస్తారు. ఔషధాలు రోగి వైద్యం చేయించుకున్న ఆస్పత్రిలో తప్ప మరెక్కడా లభించవు. ధరలు కూడా ఇటువంటి కాంబినేషన్ తో ప్రసిద్ధ కంపెనీలు తయారుచేసే మందులకు ఏమాత్రం తక్కువ ఉండవు. ఇంకా చెప్పాలంటే ఆ మందులలో ఉన్న మూల పదార్థాలు సరైన ప్రమాణాలలో ఉన్నాయో లేదో కూడా తెలియదు.అయినా సరే రోగి ఎక్కువ ధర పెట్టి ఆ మందులే కొనాలి తప్పితే... అతనికి వేరే ఆప్షన్ ఉండదు.

ఉదాహరణకు షుగర్ వ్యాధికి వైద్యం చేసే ఒక వైద్యుడు ఆసుపత్రితో అనుబంధంగా ఒక ఫార్మసీ కూడా ఉంటుంది. కొన్ని పీసీడీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని తయారు చేయించిన మందులు మాత్రమే అక్కడ లభిస్తాయి. అదే కంపెనీ తయారుచేసిన మందులను బయటి దుకాణాలలో ఎక్కడా కూడా అందుబాటులో లేకుండా చూసుకుంటారు. ఇటువంటి పీసీడీ కంపెనీలు కుప్పలు, తెప్పలుగా ఉన్నాయి. ఈ కంపెనీలు తయారు చేసే ఔషధాలు బయటి మార్కెట్లో కూడా అందుబాటులో ఉంచేందుకు డ్రగ్స్ విభాగం బాధ్యత తీసుకోవాల్సి ఉంది. నిజానికి వైద్యులు బ్రాండ్ పేరుతో పాటు ఆ ఔషధం లో ఉన్న మూల పదార్థాలను కూడా ప్రిస్క్రిప్షన్లో అందరికీ అర్థమయ్యే చక్కని చేతిరాతతో రాయాలని, వైద్యులు సూచించిన మందు ఎక్కడైనా లభించేలా, రోగికి ఇష్టమైనచోట కొనుక్కునే అవకాశం ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉంది. ఆ తీర్పు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ విభాగంపై ఉంది.తాము తయారు చేసే ఔషధాలు అందరికీ అందుబాటులో ఉంచుతామని ప్రమాణం చేసి.... ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు వైద్యులతో అనైతిక ఒప్పందం చేసుకొని రోగులపై ఆర్థిక భారం వేస్తున్న పి.సి.డి. కంపెనీలను నియంత్రించకపోతే ఈ దోపిడీ ఆగే పరిస్థితి లేదు. ఆసుపత్రిలోని ఫార్మసీలలో విక్రయిస్తున్న ఔషధాల నాణ్యతను కేంద్ర ఔషర నియంత్రణ సంస్థ (సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కౌన్సిల్ ఆర్గనైజేషన్) ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సి ఉంది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్-1940 చట్టం నియమ నిబంధనల ప్రకారం అనైతిక విధానాలకు పాల్పడుతున్న పిసిడి కంపెనీలు తయారు చేస్తున్న మందులు అవసరమైన రోగులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఈ సంస్థపై ఉంది. అలాగే ధరలను నియంత్రించేందుకు సైతం నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ కూడా కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తూ ఉంటుంది. జాలి, మానవత్వం లేకుండా వివిధ రూపాల్లో రోగులను దోచుకుంటున్న కొంతమంది వైద్యుల అనైతిక ప్రవర్తనపై చర్యలు తీసుకోకుంటే... ఒక సాధారణ మనిషి తనకు వచ్చిన వ్యాధితో కాకుండా వ్యాధికి చికిత్స చేయించుకునేందుకు. చేసిన అప్పులను తలుచుకొని ఆర్థిక సమస్యలతో మరణించే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. తిరుపతి నగరంలో కొంతమంది వైద్యులు చేస్తున్న ఈ నయా సంబంధిత దోపిడీని అరికట్టేందుకు శాఖలు సమాయత్తం కావాలి మరీ ..?

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వేసవికాలం ఎండల దృష్ట్యా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 28వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## గాండ్ల కులస్థుల మెరిట్ విద్యార్థులు విశిష్ట పురస్కారాలకు దరఖాస్తులు చేయండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ తరపున 04.05.2025 ఆదివారం తిరుపతి నగరం పూజిత రెసిడెన్సీ హొటల్ లో మొదటి వార్షికోత్సవ సభ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షకోశాధికారులు ఏ.ఆర్.కుమార్,వి.బాలసుబ్రమణ్యం లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా గాండ్ల కులస్థుల విద్యార్థిని విద్యార్థులు మార్చి 2025లో జరిగిన 10వ తరగతి,ఇంటర్ మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన (ప్రభుత్వ,ప్రైవేట్ హై స్కూల్, జూనియర్ కాలేజీ) వారికి సన్మాన కార్యక్రమంఉత్తమ విద్యార్థి పురస్కారంప్రశంసా పత్రంరాష్ట్ర సంఘం తరపున అందించి మెరిట్ విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో సత్కరించనున్నానన్నారు.కనుక అత్యధిక స్థాయిలో మార్కులు సాధించిన వారు తమ దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ సాయంత్రం లోపు పంపుకోవాలని కోరారు.కనుక గాండ్ల కులస్తులు ఈ విశిష్ట పురస్కారం పొందడానికి దరఖాస్తులు చేసుకొనువారు క్రింది వాట్సాప్ నంబర్ లకు వివరాలు ఆధారాలతో పొందుపరచాలని కోరారు.జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.కుమార్, 97012 13262 జిల్లా కోశాధికారి వి.బాలసుబ్రమణ్యం, 98858 55154 జిల్లా మహిళా కన్వీనర్ డాక్టర్ పి.కుమారి 99630 97313లకు వాట్సాప్ ద్వారా సంప్రదించి మెరిట్ విద్యార్థులు మార్క్ ల దృవీకరణ,ఆధార్,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రాలు పంపుకోవాలన్నారు.

## బదిలీపై వెళ్లిన వారికి ఘన సన్మానం

**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్లో పని చేస్తూ వారి వారి సొంత ప్రాంతానికి వెళ్లిపోవడంతో వారిని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డైట్ కళాశాలలో వీరు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మరియు ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## దొంగ అరెస్ట్.. దొంగలించిన సొత్తు స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:**
జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., అదేశాలతో తిరుపతి సిసిఎస్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో పోలీసులు వివరాలను వెల్లడించారు, SJ.బంగారు షాప్ ఓనర్ అయిన నటరాజన్ తన ఇంటి లో జరుగబోవు తన కొడుకు పెండ్లి పనులలో బిజీ గా ఉండవలసి రావడం తో తన షాప్ లో నమ్మకంగా పని చేస్తున్న వాళు ్ళ మేఘ వర్మ ఏ బన్నీ అను యువకుడికి షాప్ నిర్వహణ, అమ్మకముల పనులు అప్పగించినాడు.తరువాత 10 రోజుల క్రితం షాప్ లో బంగారు, వెండి నగల అమ్మకము వివరములు, లెక్కలు చూడాలని చెప్పగా, అప్పటి వరకు పని చేస్తున్న మేఘ వర్మ ఏ బన్నీ తన సెల్ ఫోన్ ఆఫ్ చేసుకుని ఇంటిలోని వారికి కూడా చెప్పకుండా పరారీ లో ఉన్నాడు. దీంతో షాప్ ఓనర్ నటరాజన్ షాప్ లోని అమ్మకము వివరముల చూడగా షాప్ లో సుమారు 268 గ్రాములు బంగారు నగలు, 356 గ్రాములు వెండి కనపడలేదని నిర్ధారించుని, క్రైమ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తూ షాప్ లో పని చేస్తున్న వళ్ళు మేఘ వర్మ ఏ బన్నీపై అనుమానం వ్యక్తం చేశారు. సెక్షన్ కింద కేసు నమోదు చేశాము. ఆదివారం చేర్లో పల్లి దగ్గర మేఘ వర్మ ఏ బన్నీ ని



అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు యన్. శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ యం. ప్రదీప్ కుమార్ రెడ్డి, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు అయిన మునిరాజులు, రమేశ్, గోపికృష్ణ, రవి ప్రకాష్, కానిస్టేబుల్ అయిన మోహన్, రాజశేఖర్ లను తిరుపతి జిల్లా ఎస్పి అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగింది అని,డిఎస్,పి, క్రైమ్ వారు తెలిపారు.

## శ్రీ సత్య సాయి బాబా మందిరంలో విద్యార్థులకు ఉచితంగా సమ్మర్ క్లాసులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీ భగవాన్ సత్య సాయి బాబా వారి అమ్మ ఈశ్వరమ్మ వర్ధంతిని పురస్కరించుకొని 3 వ రోజు 27- 4-2025 వ తేదీ వేసవి ఫ్రీ సమ్మర్ క్యాంప్ జరిగింది. ఈ ఉచిత క్యాంపుకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ మోటివేటర్ మరియు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బి. చంద్రప్ప హాజరు కావడం జరిగింది. వారి యొక్క మోటివేషన్ క్లాసులో బాబా ప్రధాన ఆశయా లైన ప్రేమను గురించి సేవను



గురించి మానవాళికి స్వామి చేసిన సేవలు అయినా విద్యాదానము నీటి దానము వైద్య దానము గురించి ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. చిన్నపిల్లలకు తన యొక్క మోటివేషన్ క్లాసులో చిన్నప్పటి నుంచి బాల వికాస్ విద్యా విధానం అనుసరిరంచుతూ క్రమశిక్షణ కలిగినటువంటి , మానవతా విలువల కలిగిన, సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ పిల్లలు చిన్నతనం నుంచే అలవర్చుకుని క్రమశిక్షణ కలిగి ఉండాలని.
ఇష్టపడి కష్టపడి చదివితే ఏ రకంగా తయారవుతారు ,లేని యెడల వాళ్ళ జీవితం ఎట్లా ఉంటుంది ,అనే విషయాలను చిన్న కథల రూపంలో చెప్పి పిల్లలను పెద్దలందరినీ కూడా అలరింప చేశారు. స్వామి ఇచ్చిన మన శరీరంలో ఒక్కొక్క భాగాన్ని గురించి ఎంత విలువైంది ఈ విలువైనది మనకు స్వామి ఫ్రీగా ఇచ్చినారు. దీని సక్రమంగా వినియోగించు కోవాలని అటువంటి విషయాలను చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా చారిటీ ట్రస్ట్ నిర్వాహకులు పాండు రంగయ్య, వాసు దేవరావు, చెంగయ్య, నాగభూషణం, మల్లీశ్వరి, ప్రేమ కుమారి, విద్యార్థిని, విద్యార్థులు, సత్య సాయిబాబా భక్తులు, విద్యార్థుల తల్లితండ్రులు హాజరయ్యారు.

## అంధత్వ నివారణే మా లక్ష్యం: జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** అంధత్వ నివారణే తమ లక్ష్యమని జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ తెలిపారు.ఆదివారం నగరం లోని రాములు గుడి వీధి నందు గల జైన్ సంఘం కార్యాలయం నందు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, ఉచిత కంటి వైద్య శిబిరంలో అంధత్వ నివారణే జైన్ సంఘం లక్ష్యమని అంధత్వ నిర్మూలను దిశగా ఇది మా చిన్నప్రయత్నమే అయినా దీన్ని ప్రజలు స్వాగతించడం మా పూర్వజన్మ సుకృతమని తెలిపారు.ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరంలో తిరుపతికి చెందిన ప్రతిష్టాకమైన ఎస్.వి. అరవినిద్ ఐ హాస్పిటల్ డాక్టర్ల బృందం ద్వారా 210 - మందికి కంటి పరీక్షలు నిర్వహించి 115 మందిని ఆపరేషన్కై ఎంపిక చేశారు. ఆపరేషన్కు ఎంపికైన వారిని ఆదివారం తిరపతికి తరలించారు. ఆపరేషన్కు అయ్యే ఖర్చులు, లైన్స్ చార్జిలు, రానుపోను బస్సు సౌకర్యం, భోజన వసతి, ఉండటానికి స్థలం అన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన మాట్లాడుతూ జైన్ సంఘం అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. గత నెల 52 మందికి ఆఫరేష్ జరిగినవారికి ఈ నెల 27వ తేది రివ్యూ చెకప్ చేయబడినది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ జైన్, సాగర్ జైన్, ప్రవీణ్ జైన్, లలిత్ జైన్, కమలేష్ జైన్, అమిత్ జైన్, తదితరులు పాల్గొన్నారు.




## జూన్ 11,12 వ తేదీల్లో గంగ జాతర : మే 28వ తేదీ గంగ జాతర తొలి చాటింపు

**సత్యవేడు, మేజర్న్యూస్:** పట్టణంలో జూన్ 11, 12వ తేదీల్లో గంగజాతర నిర్వహించడానికి జాతర నిర్వాహకుల కమిటీ తుది నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం స్థానిక కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వాహకులు కమిటీ సమావేశం జరిగింది.ఇందులో లాయర్ గోపీనాథ్,సోమయ్య శెట్టి, ప్రసాద్,విజయ్ నాయుడు,సదమయ్య,కోదండ రెడ్డి, దిలీప్, రాజేష్, మురళి, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గంగ జాతర నిర్వహణపై నిర్వాహకులు చర్చించారు.ఈ క్రమంలో 2025 మే 28వ తేదీన గంగ జాతరకు సంబంధించి పట్టణంలో తొలి చాటింపు వేస్తారు.జూన్ 4వ తేదీన రెండో చాటింపు ఉంటుందన్నారు.చాటింపు రోజున గంగ మిట్ట వద్ద అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున అంబళ్లు పోసి పూజలు నిర్వహిస్తారు.అలాగే అదే రోజు సదావలమ్మ అమ్మవారికి పొంగళ్ళు వండి నైవేద్యం సమర్పిస్తారు.రాత్రి కలస ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.తదుపరి జూన్ 11,12 వ తేదీలలో బుధ,గురువారం రెండు రోజులు పాటు గంగ జాతర వైభవ్తేత్రంగా నిర్వహించనున్నారు.

